

ఎటు చూసినా పచ్చదనమే

ప్రకృతికి పట్టం కట్టేలా నగరంలో ప్రధాన రహదారులు సరికొత్త అందంతో మెరిసిపోతున్నాయి. ట్రాఫిక్ గందరగోళంలోనూ రోడ్డు డివైడర్ మధ్యలో పచ్చదనం విరజిమ్ముతున్న దృశ్య మాలిక ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. కూకట్‌పల్లి మెట్రోకి సమీపంలో ఉన్న సాయిబాబానగర్ ప్రధానరోడ్డులో ఉన్న డివైడర్‌లో మొక్కలు ఏపుగా పెరిగాయి. ట్రాఫిక్ టెన్షన్, ధూళి పొగలతో విసిగిపోతున్న నగర వాసులకు ఈ చెట్లు చల్లదనాన్ని అందిస్తున్నాయి.

కూకట్‌పల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి)





రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ముగిసిన ఉమారామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

● పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ మే 9(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులను సత్కరించి ప్రసాదాలు అందజేశారు. భారత సైనికులు పాకిస్థాన్‌కు దీటైన జవాబు ఇస్తున్నారని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైన్యానికి అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. పాకిస్థాన్ చర్యలు వారికే నష్టం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రంగారావు, శ్రవణ్‌కుమార్, బాబురావు, ఆలయ మాజీ చైర్మన్ తులసిరావు, ఈవో ఆంజనేయులు, విజయకుమార్ చౌదరి, రామస్వామి, కేపీఎస్ రామారావు, వాసు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



శ్రావణి

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రావణికి జేఎన్‌టీయూ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధిపై ఆమె పరిశోధన చేసి అధునాతన "క్వాడ్‌కాప్టర్ డ్రోన్"ను రూపొందించారు. ఈ డ్రోన్ రూపకల్పనలో 'షేప్ ఆప్టిమైజేషన్', 'జెనరేటివ్ డిజైన్' వంటి ఆధునిక సాంకేతికతలను సమన్వయ పరిచి, వాయుగత సామర్థ్యాన్ని, నిర్మాణ బలాన్ని పెంచారు. శ్రావణి రూపొందించిన డ్రోన్లు కంపన నిరోధకత, శ్రేణి ఆధారంగా మంచి పనితీరును కలిగి ఉంటాయని ఆచార్యులు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు పర్యవేక్షణ, తనిఖీ, సరఫరా, రక్షణ, వ్యవసాయం, నిర్మాణ రంగాలతో పాటు, విపత్తు నిర్వహణ, పర్యావరణ అనుసరణ వంటి అనేక కీలక రంగాలలో వినియోగించే డ్రోన్లకు ఉపకరిస్తాయని వారు పేర్కొన్నారు. ఆధునిక డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఈ పరిశోధన కొత్త దిశను నిర్దేశించగలదని ఆచార్యులు వెల్లడించారు. పీహెచ్‌డీ డాక్టరేట్ పొందిన శ్రావణికి తోటి ఆచార్యులు, వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

జేఎన్‌టీయూ హాస్టల్ మెస్‌లను ప్రైవేటుకు ఇవ్వొద్దు..!

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూహెచ్ అనుబంధ కళాశాలల్లోని మెస్‌లను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వొద్దని పలువురు విద్యార్థులు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని యూనివర్సిటీ కళాశాలల్లో టెండర్ల ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ప్రైవేటు ఏజెన్సీలు నడిపిస్తున్న మెస్సుల్లో ఆహారం కల్తీ జరిగిన సంఘటనలు అనేకం ఉన్నందున, ఆ మెస్‌లను కాంట్రాక్టర్లకు బదులు స్టూడెంట్స్‌కు అప్పగించాలని వారు విన్నవించారు. దీంతో రాజకీయ పార్టీల నుంచి ఒత్తిళ్లు తగ్గుతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రిజిస్ట్రార్‌ను కలిసిన విద్యార్థుల్లో గోపాల చంద్రశేఖర్, పూల అరవింద్ కుమార్, శివకృష్ణ, సిద్ధార్థ, బ్రహ్మం తదితరులున్నారు.

నాలా విస్తరణ పనుల పరిశీలన

గచ్చిబౌలి, మే 9(ఆంధ్రజ్యోతి): నల్లగండ్ల పెద్దచెరువు నుంచి భెల్ చౌరస్తా వరకు జరుగుతున్న నాలా విస్తరణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు, అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు జరుగుతున్న సమయంలో అధికారులు పర్యవేక్షించాలని, సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలం ముగిసే లోపు లింగంపల్లి నుంచి భెల్ చౌరస్తా వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. లింగంపల్లి మార్కెట్ వద్ద ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నాలాలు కలుస్తాయని, ఇక్కడ గోడను పటిష్ఠంగా నిర్మించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారాన్ని అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు.రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, శ్రీనివాస్, ఏఈ	7993360292
బాలాజీనగర్, శ్రీనివాస్, ఏఈ	7993360292
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, బీజం వర్షిణి, ఏఈఈ	9381121636
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

ఈదండి.. ఆడండి..!

● కేపీహెచ్‌బీలో అందుబాటులోకి ఇండోర్ స్టేడియం
● తక్కువ ఫీజుతో స్విమ్మింగ్, షటిల్ బ్యాడ్మింటన్
● ప్రస్తుతం పురుషులకే
● త్వరలో పిల్లలు, మహిళలకు స్విమ్మింగ్ అవకాశం



ఇండోర్ స్టేడియం ముఖద్వారం



స్విమ్మింగ్ చేస్తున్న యువకులు

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో క్రీడాభిమానులకు ఇదొక శుభవార్త. అతి తక్కువ ఫీజులతో అందుబాటులోకి వచ్చిన ఇండోర్ స్టేడియం ఇప్పుడు స్విమ్మింగ్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి ఆటలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం స్విమ్మింగ్ అవకాశం పురుషులకు మాత్రమే ఉన్నా.. త్వరలోనే మహిళలు, పిల్లలు కూడా అవకాశం కల్పిస్తామని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు.

అందుబాటులోకి స్విమ్మింగ్‌పూల్, బ్యాడ్మింటన్..

కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్, షటిల్ బ్యాడ్మింటన్ ఆడే అవకాశం ఉంది. గంటకు 50 మంది స్విమ్మింగ్, ఒక్కో బ్యాడ్మింటన్ కోర్టులో గంటకు ఆరుగురు చొప్పున నాలుగు కోర్టుల్లో కలిపి 24 మంది ఆడవచ్చు. ఐదేళ్లుగా ప్రైవేటుతో నడిచిన కేంద్రాన్ని గత నెలలో జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం ఇందులో ఫీజులు చాలా తక్కువగా ఉన్నాయి. స్విమ్మింగ్‌కు నెలకు రూ.500, షటిల్ బ్యాడ్మింటన్‌కు రూ.1000గా నిర్ణయించారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు స్విమ్మింగ్, సాయంత్రం 7 నుంచి 9 వరకు పెద్దలు షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకోవచ్చు. ప్రతి సోమవారం స్టేడియానికి సెలవు ఉంటుంది. స్టేడియానికి వచ్చే వారికి వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం స్విమ్మింగ్‌పూల్‌లో పురుషులకు మాత్రమే అవకాశం కల్పించారు. అతి త్వరలో పిల్లలు, మహిళలకు అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. చిన్నారులకు ఈత నేర్పడం కోసం ప్రత్యేకంగా కోచ్‌లను నియమిస్తామని పేర్కొంటున్నారు.



షటిల్ ఆడుతున్న చిన్నారులు

స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రస్తుతం ఈ స్టేడియం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నడుస్తోంది. గతంలో అధిక చార్జీలు ఉండేవి. ప్రస్తుతం అందులో నాలుగోవంతు చెల్లిస్తే సరిపోతుంది. స్విమ్మింగ్ చేయాలనుకునే వారు, షటిల్ బ్యాడ్మింటన్ ఆడాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- వీరానంద్, గేమ్స్ ఇన్‌స్పెక్టర్, కూకట్‌పల్లి జోన్

నేడు ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ వార్డు మెంబర్ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సాధారణ వైద్యపరీక్షలతో పాటు డాక్టర్స్ ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. రాజీవ్‌గాంధీనగర్, సర్దార్‌నగర్, కైత్లాపూర్ ఫ్లైఓవర్, వివేక్‌నగర్, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్, పీపుల్స్ హాస్పిటల్, ఓమ్ని హాస్పిటల్, బాలాజీనగర్ దర్గా ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, 15వఫేజ్, కైత్లాపూర్, రాఘవేంద్రకాలనీ, ఏడోఫేజ్, బాలాజీనగర్, సాయిబాబా టెంపుల్, రాందేవ్‌రావు హాస్పిటల్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, న్యూ బాలాజీనగర్, వివేక్‌నగర్, మూసాపేట్, గూడ్‌షెడ్ రోడ్డు, ఎస్సీ నగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 35, కాకరకాయ 40, బీరకాయ 40, క్యాబేజీ 10, బీన్స్ 125, క్యారెట్ 23, గోబిపువ్వు 23, దొండకాయ 21, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 15, కంద 85, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 18, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింత పండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 30, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.





బాలానగర్: అన్ని పార్టీల నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



కేపీహెచ్‌బీ కాలనీ: మురళీనాయక్ మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న కోదండ రామయ్య తదితరులు

సైన్యానికి అండగా నిలుద్దాం

● భారత సైన్యానికి సంఘీభావంగా పలు ప్రాంతాల్లో ర్యాలీ, ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బాలానగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): సరిహద్దుల్లో భారత సైన్యం పాకిస్థాన్ దాడులను తిప్పికొట్టడంపై పలువురు కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. సైన్యానికి ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. భారత సైన్యానికి సంఘీభావంగా బాలానగర్ నేతలు శుక్ర వారం ర్యాలీ నిర్వహించారు. బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజుకాలనీ గాంధీ విగ్రహం నుంచి బాలానగర్ ప్రధాన రహదారి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలి నిర్వహించారు. ర్యాలీలో బాలానగర్ డివిజన్‌కు చెందిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఫతేనగర్: స్వామి వారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్

ఫతేనగర్: భారతసైన్యానికి మద్దతుగా, దేశ సైనికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదని ఆకాంక్షిస్తూ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శుక్రవారం ఫతేనగర్ శివాలయంలో, ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు.

మురళీనాయక్ మృతి బాధాకరం

కేపీహెచ్‌బీకాలనీ: అగ్నివీర్ మురళీ నాయక్ మృతికి నివాళులర్పిస్తూ శుక్రవారం కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో కోదండరామయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాలు పట్టుకుని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నరసింగరావు, గణేశ్‌నాయక్, రామ్లా నాయక్, ప్రసాద్ నాయక్, మోహన్ నాయక్, మెడికల్ ప్రభాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీతో నూతన కార్యవర్గ సభ్యులు

కాలనీ అభివృద్ధికి కృషి చేయండి: ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ జయప్రకాష్ నారాయణనగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషిచేయాలని, తన సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, కోటిరెడ్డి, అంజయ్య, సూర్యనారాయణ, బసవేశ్వరరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వరరావు, లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీధరాచారి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ మూడవ లైన్‌లో తాగునీరు అపరిశుభ్రంగా సరఫరా అవుతుంది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించి లీకేజీలను వెంటనే అరికట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముదుకెళ్తున్నామని, కాలనీ వాసులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర, వాటర్ లైన్‌మెన్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

భెల్‌కాలనీ, మే 9(ఆంధ్రజ్యోతి): భెల్ కాలనీలోని అభిషేక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారం రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం విశ్వక్సేతన పూజ, వాస్తు పూజలు, అంకురార్పణ, వైనతేయ ప్రతిష్ఠ, అగ్నిప్రతిష్ఠ, అధివానహోమం, కుంభస్థాపన, మంగళశాసనం తదితర విశేష కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మూలవిగ్రహానికి ఫల పంచామృతాభిషేకం, తులసిపూజలు నిర్వహించి, చందనంతో స్వామివారిని అలంకరించారు.

వారం పాటు జరిగే పూజలివే..

శనివారం నిత్యపూజలు, చందన అలంకరణ, లక్ష తులసిపూజ, జ్వాలా లక్ష్మీనరసింహస్వామి హోమం, శేషవాహన సేవ, 11వ తేదీన నృసింహ జయంతి సందర్భంగా నవనారసింహ హోమం, లక్ష్మీనరసింహస్వామి లక్షమల్లెపూలతో అభిషేకం, హనుమత్ వాహనసేవ, 12వ తేదీన రుణ విమోచన నారసింహ హోమం, గరుడోత్సవం, సాయంత్రం స్వామివారి దివ్య కల్యాణోత్సవం, గరుడోత్సవం, 13వ తేదీన మహాలక్ష్మి హోమం, గజవాహన సేవ, 14వ తేదీన లక్ష్మీ నారసింహ హోమం, అన్నసమారాధన, ప్రత్యేక హోమాలు, విశేష పూజలు జరుగుతాయన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనాలనుకునే భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.



సుగంధాల అలంకరణలో నరసింహస్వామి

లులు మాల్‌లో మ్యాంగో ఫెస్టివల్ ప్రారంభం



మ్యాంగో ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో ఏర్పాటు చేసిన మ్యాంగో ఫెస్టివల్ ప్రారంభమైంది. శుక్రవారం సంస్థ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ షేక్‌తో కలిసి రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా ప్రారంభించారు. వినియోగదారులకు 50 రకాల మామిడి పండ్లను అందుబాటులో ఉంచామని వారు తెలిపారు. బయట మార్కెట్‌లో రెండు, మూడు రకాలకు మించి మనకు దొరకవని, కానీ ఇక్కడ అన్ని ప్రాంతాల్లో పండించిన తాజా మామిడి పండ్లను లులు మాల్‌లో నగర వాసులకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. ఈ నెల 18 వరకు ఈ ఫెస్టివల్ ఉంటుందని అబ్దుల్ ఖదీర్ తెలిపారు. మామిడి పండ్లతో పాటు పచ్చళ్లు, కేక్‌లు, ఐస్‌క్రీం, బేకరీ ఉత్పత్తులు, కూల్ డ్రింక్స్, మ్యాంగో పులావ్ అందుబాటులో ఉంచినట్లు ఆర్ఎం మహ్మద్ షరీఫ్, జీఎం విమేష్ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి


జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి, మే 9(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడేకు ఇజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మాదాపూర్, హఫీజ్‌పేట డివిజన్లతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరారు.

సైనికులకు మద్దతుగా నేడు ర్యాలీ

గచ్చిబౌలి, మే 9(ఆంధ్రజ్యోతి): దేశ సైనికులకు మద్దతుగా ఆదివారం బొటానికల్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారావు తెలిపారు. సైనికుల్లో ధైర్యం నింపి, వారి వెంట దేశ ప్రజలు ఉన్నారనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటలకు గార్డెన్ నుంచి బయలుదేరి కొత్తగూడ చౌరస్తా వరకు, అక్కడి నుంచి తిరిగి గార్డెన్‌కు ర్యాలీ చేరుకుంటుందని బాలకృష్ణారావు వివరించారు. దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. వాకర్లు తప్పకుండా భారత దేశ జాతీయ జెండాలతో రావాలని కోరారు.


కైలాష్‌నగర్ రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

పొంగిపొర్లుతున్న మురుగు..
ఇబ్బందులు పడుతున్న ప్రజలు

చందానగర్, మే 9(ఆంధ్రజ్యోతి): చందానగర్ నుంచి అమీన్‌పూర్ వెళ్లే రహదారిలో కైలాష్‌నగర్ వద్ద మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి పొర్లుతోంది. కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు కావడం, పక్కనే పోచమ్మ దేవాలయం ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోడ్డుపై పారుతుండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని ఆలయానికి వచ్చే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుంచి పరిస్థితి ఇలానే ఉందని.. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రేపు బొటానికల్ గార్డెన్‌లో బర్డ్ వాక్

గచ్చిబౌలి, మే 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 11న బొటానికల్ గార్డెన్‌లో బర్డ్ వాక్ నిర్వహించనున్నట్లు టీజీఎఫ్‌డీసీ ఎకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు వాక్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పక్షుల జాతులను గుర్తించడం, ఏ పక్షులు ఎలాంటి వాతావరణంలో ఏ రకమైన వృక్షాలపై గూళ్లు కడతాయి, ఎలాంటి ఆహారం తీసుకుంటాయి అనే అంశాలను తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. ఈ అంశాలను పక్షుల నిపుణులు వివరిస్తారని చెప్పారు. బర్డ్ వాక్‌లో పాల్గొనాలనుకునే వారు 9885298980, 7382307476 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


సుగంధాల అలంకరణలో నరసింహస్వామి

ఖేల్‌కాలనీ, మే 9(ఆంధ్రజ్యోతి): భెల్‌కాలనీలోని అభిషేక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారం రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం విశ్వక్సేతన పూజ, వాస్తు పూజలు, అంకురార్పణ, వైనతేయ ప్రతిష్ఠ, అగ్నిప్రతిష్ఠ, అధివానహోమం, కుంభస్థాపన, మంగళశాసనం తదితర విశేష కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మూలవిగ్రహానికి ఫల పంచామృతాభిషేకం, తులసిపూజలు నిర్వహించి, చందనంతో స్వామివారిని అలంకరించారు.

వారం పాటు జరిగే పూజలివే..

శనివారం నిత్యపూజలు, చందన అలంకరణ, లక్ష తులసిపూజ, జ్వాలా లక్ష్మీనరసింహస్వామి హోమం, శేషవాహన సేవ, 11వ తేదీన నృసింహ జయంతి సందర్భంగా నవనారసింహ హోమం, లక్ష్మీనరసింహస్వామి లక్షమల్లెపూలతో అభిషేకం, హనుమత్ వాహనసేవ, 12వ తేదీన రుణవిమోచన నారసింహ హోమం, గరుడోత్సవం, సాయంత్రం స్వామివారి దివ్య కల్యాణోత్సవం, గరుడోత్సవం, 13వ తేదీన మహాలక్ష్మి హోమం, గజవాహన సేవ, 14వ తేదీన లక్ష్మీనారసింహ హోమం, అన్నసమారాధన, ప్రత్యేక హోమాలు, విశేష పూజలు జరుగుతాయన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనాలనుకునే భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.


ఎమ్మెల్యే గాంధీతో నూతన కార్యవర్గ సభ్యులు

కాలనీ అభివృద్ధికి కృషి చేయండి

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ జయప్రకాష్ నారాయణనగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా కాలనీ అభివృద్ధికి కృషిచేయాలని, తన సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్‌రెడ్డి, కోటిరెడ్డి, అంజయ్య, సూర్యనారాయణ, బసవేశ్వరరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వరరావు, లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి, శైలేష్‌రెడ్డి, శ్రీధరాచారి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నాలా విస్తరణ పనుల పరిశీలన

గచ్చిబౌలి, మే 9(ఆంధ్రజ్యోతి): నల్లగండ్ల పెద్దచెరువు నుంచి బెల్ చౌరస్తా వరకు జరుగుతున్న నాలా విస్తరణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు, అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు జరుగుతున్న సమయంలో అధికారులు పర్యవేక్షించాలని, సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలం ముగిసే లోపు లింగంపల్లి నుంచి బెల్ చౌరస్తా వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. లింగంపల్లి మార్కెట్ వద్ద ఇతర ప్రాంతాల నుంచి వచ్చే నాలాలు కలుస్తాయని, ఇక్కడ గోడను పటిష్ఠంగా నిర్మించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సమ్మర్ క్యాంపులు


వాలీబాల్‌లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

- జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహణ
- శేరిలింగంపల్లి జోన్‌లో 43 మైదానాల్లో క్రీడల్లో శిక్షణ
- ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు


స్కేటింగ్‌లో ఉత్సాహంగా..


యోగా చేస్తున్న విద్యార్థినులు

చందానగర్, మే 9(ఆంధ్రజ్యోతి): నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం వేసవిలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సమ్మర్ క్యాంప్‌ల నిర్వహణకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్, యూసుఫ్‌గూడ, పటాన్‌చెరువు, శేరిలింగంపల్లి సర్కిళ్లలో 43 క్రీడా మైదానాల్లో సౌకర్యాలు కల్పించారు. మొత్తం 17 క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. ఏప్రిల్ 28 నుంచి మే 31 వరకు సమ్మర్ క్యాంప్‌లు కొనసాగుతాయని శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్ విరానంద్ తెలిపారు. ప్రస్తుతం అన్ని క్రీడా మైదానాల్లో సుమారు 1700 మంది క్రీడాకారులు నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ పొందుతున్నారు.

సర్కిళ్ల వారీగా క్రీడా మైదానాలు

చందానగర్ సర్కిల్ పరిధిలో పీజేఆర్ స్టేడియం, మియాపూర్ క్రికెట్ మైదానాల్లో సమమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో డీయస్స్ కాలనీ, గౌతమి ఎన్‌క్లేవ్‌లలో విద్యార్థులు శిక్షణ పొదుతున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో బోరబండ, ఎర్రగడ్డ మైదానం, ఏజీ కాలనీలో శిక్షణకు అవకాశం కల్పించారు. పటాన్‌చెరువు సర్కిల్‌లో బీహెచ్‌ఈఎల్ మైదానం, బీహెచ్‌ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ మైదానం, సంకల్ప మైదానం, నేతాజీనగర్ మైదానాల్లో శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా 17 క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. రన్నింగ్, క్రికెట్, క్యారమ్, బాక్సింగ్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, తైక్వాండో, స్కేటింగ్, జిమ్నాస్టిక్స్, యోగా, షటిల్, బ్యాడ్మింటన్‌లతో పాటు ఇతర క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంచుతాయి. భవిష్యత్తులో వారు క్రీడల్లో రాణించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. క్రీడా మైదానాల వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- విరానంద్, శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ గేమ్స్ ఇన్‌స్పెక్టర్

భెల్ టౌన్‌షిప్‌లో రాకపోకలపై ఆంక్షలు

ఖేల్‌కాలనీ, మే 9(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం తీసుకుంటున్న భద్రత చర్యల్లో భాగంగా శుక్రవారం నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే పలు రహదారులపై ఆంక్షలు విధించారు. కొంతకాలంగా ప్రధాన రహదారి తప్ప ఇతర రహదారులను మూసివేస్తామని యాజమాన్యం ప్రకటించి, అమలు చేయగా కాలనీవాసులు, కార్మికులు, పరిసర ప్రాంత వాసుల నుంచి వచ్చిన వ్యతిరేకతతో నిర్ణయాన్ని వాయిదా వేశారు. అయితే బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం తిరిగి శుక్రవారం ఆంక్షలను అమలులోకి తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో తీసుకుంటున్న భద్రత చర్యల్లో భాగంగా బీహెచ్‌ఈఎల్‌లో సైతం రాకపోకలను కట్టుదిట్టం చేస్తున్నామని యాజమాన్యం వెల్లడించింది.


ఎంఐజీకాలనీ వద్ద గేటు మూసివేయడంతో పక్కనుంచి వెళ్తున్న కాలనీవాసులు

లింగంపల్లి నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే ప్రధాన చెక్‌పోస్ట్‌ను రాత్రి 11.30 నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేస్తారు. అశోక్‌నగర్‌కు వెళ్లే రహదారి శ్రీనివాస్ సినిమా హాల్ వద్ద ఉన్న గేటును పూర్తిగా మూసివేశారు. హెచ్‌ఐజీ నుంచి టౌన్‌షిప్‌లోకి ప్రవేశించే రెండు రహదారుల్లో సుందరవనం రహదారి పూర్తిగా తెరిచి ఉంచుతారు. ఎల్ఐజీ కాలనీ, ఎంఐజీకాలనీ, జిల్లా పరిషత్ పాఠశాల వద్ద గల ప్రధాన గేట్లను ఉదయం 5.30 నుంచి 8.30 వరకు.. తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు తెరిచి ఉంచి అనంతరం మూసివేస్తారు. మ్యాక్ సొసైటీ కాలనీ, ఎంఐజీ బ్యాంక్ రోడ్డును పూర్తిగా మూసివేశారు. ఈ మేరకు టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ ఎస్టేట్ ఏజీఎం సురన్‌ప్రసాద్ సర్క్యులర్ విడుదల చేశారు.


హెచ్‌ఐజీకాలనీ వద్ద మూసివేసిన రహదారి, ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

ప్రజల నుంచి వ్యతిరేకత

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోకి రాకపోకలపై యాజమాన్యం ఆంక్షలు విధించడంపై కార్మికులు, ఉద్యోగులు, విశ్రాంతి కార్మికులు, పరిసర కాలనీల ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. భద్రత చర్యల పేరిట యాజమాన్యం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని వాపోతున్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోనే ఎస్‌బీఐ బ్యాంకు, పోస్టాఫీసు ఉన్నాయి. అలాగే విశ్రాంతి కార్మికులు ప్రతిరోజూ కాలనీలో గల ఆసుపత్రికి వైద్య చికిత్సల కోసం వస్తుంటారు. గేట్లను మూసివేయడంతో లింగంపల్లి వరకు వెళ్లి ప్రధాన చెక్‌పోస్ట్ నుంచి గుర్తింపు కార్డు చూపించి వెళ్లాల్సి వస్తోంది. అలాగే పోస్టాఫీసులో సైతం మాధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే లావాదేవీలు జరుగుతుండగా ఆ సమయాల్లోనే రాకపోకలపై ఆంక్షలు విధించడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, మే9 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ భాస్కర్ తెలిపారు. ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు ఖాజాగూడ, ఏసీ అంట్లాంటిక్ అపార్టుమెంట్, వీకర్ సెక్షన్ కాలనీ, ఓక్రిడ్జ్ స్కూల్ ప్రాంతం, కుమ్మరి బస్తీ, సాయి ఐశ్వర్య, అపర్ణ టవర్స్ నానక్‌రామ్‌గూడ, మీనాక్షి ప్రాంతంలో.. ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు వినాయక్ నగర్, వెంకటేశ్వర స్వామి టెంపుల్ లేన్, ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు మహిళా మండలి, గాయత్రి నెస్ట్, ఆర్‌టీటీసీ, శ్రీరామ స్కూల్ ప్రాంతం, చర్చ్, సుమధుర అపార్టుమెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు అంబికా సూపర్ మార్కెట్, పెద్దమ్మ టెంపుల్, బీఎస్ చౌరస్తా, వెంకటేశ్వరస్వామి టెంపుల్.. 3.30 నుంచి 4 గంటల వరకు కాలోజీ చౌరస్తా, అలైబలై చౌరస్తా, స్వామి గౌడ్ ఇంటి ప్రాంతం.. 4 నుంచి 4.30 గంటల వరకు పద్మశ్రీ గార్డెన్, శ్రీజ హాస్పిటల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.


అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న సిబ్బంది

ఖాజాగూడలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

రాయదుర్గం, మే 9(ఆంధ్రజ్యోతి): ఖాజాగూడ గ్రామం సర్వే నంబర్ 27లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, మే 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ వార్డు మెంబర్ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు డాక్టర్స్ ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్


శ్రావణి

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శ్రావణికి జేఎన్‌టీయూ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధిపై ఆమె పరిశోధన చేసి అధునాతన "క్వాడ్‌కాప్టర్ డ్రోన్"ను రూపొందించారు. ఈ డ్రోన్ రూపకల్పనలో 'షేప్ ఆప్టిమైజేషన్', 'జెనరేటివ్ డిజైన్' వంటి ఆధునిక సాంకేతికతలను సమన్వయ పరిచి, వాయుగత సామర్థ్యాన్ని, నిర్మాణ బలాన్ని పెంచారు. శ్రావణి రూపొందించిన డ్రోన్లు కంపన నిరోధకత, శ్రేణి ఆధారంగా మంచి పనితీరును కలిగి ఉంటాయని ఆచార్యులు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు పర్యవేక్షణ, తనిఖీ, సరఫరా, రక్షణ, వ్యవసాయం, నిర్మాణ రంగాలతో పాటు, విపత్తు నిర్వహణ, పర్యావరణ అనుసరణ వంటి అనేక కీలక రంగాలలో వినియోగించే డ్రోన్లకు ఉపకరిస్తాయని వారు పేర్కొన్నారు. ఆధునిక డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఈ పరిశోధన కొత్త దిశను నిర్దేశించగలదని ఆచార్యులు వెల్లడించారు. పీహెచ్‌డీ డాక్టరేట్ పొందిన శ్రావణికి తోటి ఆచార్యులు, వర్సిటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

'జేఎన్‌టీయూ హాస్టల్ మెస్‌లు ప్రైవేట్‌కు ఇవ్వొద్దు'

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూహెచ్ అనుబంధ కళాశాలల్లోని మెస్‌లను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వొద్దని పలువురు విద్యార్థులు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని యూనివర్సిటీ కళాశాలల్లో టెండర్ల ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ప్రైవేటు ఏజెన్సీలు నడిపిస్తున్న మెస్సుల్లో ఆహారం కల్తీ జరిగిన సంఘటనలు అనేకం ఉన్నందున, ఆ మెస్‌లను కాంట్రాక్టర్లకు బదులు స్టూడెంట్స్‌కు అప్పగించాలని వారు విన్నవించారు. దీంతో రాజకీయ పార్టీల నుంచి ఒత్తిళ్లు తగ్గుతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రిజిస్ట్రార్‌ను కలిసిన విద్యార్థుల్లో గోపాల చంద్రశేఖర్, పూల అరవింద్ కుమార్, శివకృష్ణ, సిద్ధార్థ, బ్రహ్మం తదితరులున్నారు.

సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ మూడవ లైన్‌లో తాగునీరు అపరిశుభ్రంగా సరఫరా అవుతుంది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించి లీకేజీలను వెంటనే అరికట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముదుకెళ్తున్నామని, కాలనీ వాసులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. హెచ్‌ఎండబ్ల్యుఎస్ డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర, వాటర్ లైన్‌మెన్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన


పైపులైను పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ చెరువు వద్ద సుమారు రూ.2 రెండు కోట్ల నిధులతో చేపడుతున్న పైపులైను నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రగతినగర్ పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న డ్రైనేజీ నీరు ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. పైపులైను నిర్మాణం పూర్తయితే ఎల్లమ్మ చెరువులో డ్రైనేజీ నీరు కలవదని, నీరు పరిశుభ్రంగా ఉండి గుర్రపుడెక్క పెరగడం, దుర్వాసన రావడం, దోమల బెడద వంటి సమస్యలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, ఎంఆర్‌కే రెడ్డి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

నాగలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

హైదర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలో నాగలింగేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు నాగభూషణం, కృపాకర్‌గౌడ్, యాదగిరి, శంకర్‌గౌడ్, మహేష్, ఆదర్శ్, పోశెట్టిగౌడ్, నాగార్జున, దేవేందర్, రామకృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ముగిసిన ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ మే 9(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబూరావు, తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రజాప్రతినిధులను సత్కరించి ప్రసాదాలు అందజేశారు. భారత సైనికులు పాకిస్థాన్‌కు దీటైన జవాబు ఇస్తున్నారని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైన్యానికి అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రంగారావు, శ్రవణ్‌కుమార్, బాబూరావు, ఆలయ మాజీ చైర్మన్ తులసీరావు, ఈవో ఆంజనేయులు, విజయకుమార్ చౌదరి, రామస్వామి, కేవీఎస్ రామారావు, వాసు పాల్గొన్నారు.


శివాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఉగ్రమూకలపై పోరుకు మద్దతుగా..

బాలానగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ పని ఖతమని పలువురు కార్పొరేటర్లు అన్నారు. భారత సైన్యానికి మద్దతుగా బాలానగర్ నేతలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజుకాలనీ గాంధీ విగ్రహం నుంచి బాలానగర్ ప్రధాన రహదారి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలి నిర్వహించారు. ర్యాలీలో బాలానగర్ డివిజన్‌కు చెందిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రత్యేక పూజలు..

ఫతేనగర్: భారత సైన్యానికి మద్దతుగా, దేశ సైనికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదని ఆకాంక్షిస్తూ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శుక్రవారం ఫతేనగర్ శివాలయంలో, ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

పెండింగ్ వేతనాలను చెల్లించాలని కార్మికుల ధర్నా

నిజాంపేట్, మే 9 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు మార్చి నెల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతినగర్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత ఏప్రిల్ 28న పెండింగ్ వేతనాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించగా, రెండు నెలల వేతనాలను కలిపి మే 2న చెల్లిస్తామని మేనేజర్ పవన్‌కుమార్ హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత మేనేజర్‌ను అడిగితే ట్రెజరీ నుంచి వేతనాలు రాలేదని, మార్చి నెల చెక్కు ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉందని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కార్మికులకు ప్రతీ నెలా వేతనాలు చెల్లించేలా చూడాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నేత రాములు

ఐక్యమత్యంతోనే డిమాండ్ల సాధన: ఏఐటీయూసీ

జీడిమెట్ల, మే 9(ఆంధ్రజ్యోతి): కార్మికులు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే తమ డిమాండ్లను సాధించుకోగలరని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని చివరి బస్టాప్‌లో ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులందరూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు హరనాథ్‌రావు, మునలయ్య, శ్యామ్యూల్, సోమయ్య, కృష్ణ, మల్లేష్, అశోక్, ఆశప్ప, రాజు,కనకరాజు, మహేష్, బాలరాజు, నాగయ్య పాల్గొన్నారు.

రేపు నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి జయంతి మహోత్సవం

షాపూర్‌నగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ జీడిమెట్ల బస్సు డిపో ఎదురుగా ఉన్న నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి మహోత్సవం ఆదివారం జరుగుతుందని ఆలయకమిటీ ఛైర్మన్ ఇంద్రసేన గుప్తా, కమిటీ సభ్యులు తెలిపారు. 11వ తేదీ ఉదయం 6 గంటలకు స్వామివారికి అభిషేకం, అర్చనలు, 11 గంటలకు స్వామివారి కల్యాణం ఘనంగా జరుగుతుందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఇంద్రసేన గుప్తా కోరారు.


నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి


నిన్న: ప్రమాదకరంగా ఉన్న రోడ్డు కటింగ్‌లు


నేడు: మట్టిపోసి మరమ్మతులు చేశాక ఇలా..

రోడ్డు కటింగ్‌లకు మరమ్మతులు

షాపూర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): 'అధికారుల అలసత్వం-ప్రజలకు ప్రాణసంకటం' శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. గాజులరామారం చౌరస్తాలోని ఉషోదయ టవర్స్ ముందు రోడ్డు విస్తరణలో భాగంగా మూడువైపులా రోడ్డువేసి కటింగ్‌లను అలాగే వదిలేశారు. దీంతో అక్కడ ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారిందని, మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారని ఆంధ్రజ్యోతి తన కథనంలో పేర్కొంది స్పందించిన అధికారులు ప్రమాదంగా మారిన గుంతలో మట్టిపోసి మరమ్మతు చేశారు. రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

జేఎన్‌టీయూ హాస్టల్ మెస్‌లను ప్రైవేట్‌కు ఇవ్వొద్దు

● రిజిస్ట్రార్‌కు విద్యార్థుల వినతి

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూహెచ్ అనుబంధ కళాశాలల్లోని మెస్‌లను ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వొద్దని పలువురు విద్యార్థులు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని యూనివర్సిటీ కళాశాలల్లో టెండర్ల ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని వారు ఆరోపించారు. ప్రైవేటు ఏజెన్సీలు నడిపిస్తున్న మెస్సుల్లో ఆహారం కల్తీ జరిగిన సంఘటనలు అనేకం ఉన్నందున, ఆ మెస్‌లను కాంట్రాక్టర్లకు బదులు స్టూడెంట్స్‌కు అప్పగించాలని వారు విన్నవించారు. దీంతో రాజకీయ పార్టీల నుంచి ఒత్తిళ్లు తగ్గుతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రిజిస్ట్రార్‌ను కలిసిన విద్యార్థుల్లో గోపాల చంద్రశేఖర్, పూల అరవింద్ కుమార్, శివకృష్ణ, సిద్ధార్థ, బ్రహ్మం తదితరులున్నారు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, మే 9(ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్ రంగారెడ్డి బండ సబ్-స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు సెయింట్ ఆన్స్ స్కూల్ ఫీడర్ పరిధిలోని రెనోవా ఆస్పత్రి ప్రాంతం, ఎన్‌సీఎల్ కాలనీ, శ్రీ ఎవెన్యూ గేట్ నెంబరు-3, సెయింట్ ఆన్స్ స్కూల్ పరిసరాల్లో కరెంట్ ఉండదన్నారు.

●రామరాజు నగర్ ఫీడర్ పరిధిలోని ఫ్రెండ్‌సర్కిల్ హోటల్, అల్వాల్ రోడ్డు ప్రాంతం, భజరంగహిల్స్ ఫీడర్లలోని సుచిత్రా ప్రధాన రహదారి, భజరంగ హిల్స్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సా.5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

● కొంపల్లి సబ్-స్టేషన్‌లోని పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు దూలపల్లిలోని రామ్‌రెడ్డినగర్, రేణుకా ప్లాస్టిక్ ఫ్యాక్టరీ, మహాదేవ కాంటా ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

గాజులరామారం సబ్-స్టేషన్ పరిధిలో..

గాజులరామారం(ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని బాలయ్యనగర్, కైలాస్‌హిల్స్ 11కేవీ ఫీడర్లలోని మహాదేవపురం వార్డు ఆఫీసు, మహాదేవపురం, బాలయ్య నగర్, షిరిడీ హిల్స్, పాగా టూల్స్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు.

107 మంది విధులకు డుమ్మా!

ఏడాదిగా గైర్హాజరవుతున్న పారిశుధ్య సిబ్బంది

- ఉన్నవారితోనే సరిపెడుతున్న అధికారులు
- కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పడకేస్తున్న పారిశుధ్యం
- 80 మందికి నోటీసులు జారీ

కుత్బుల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని నాలుగు డివిజన్ల పరిధిలో కొందరు పారిశుధ్య సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఫలితంగా ఒకవైపు పరిసరాల పరిశుభ్రత కొరవడి ప్రజలు ఇబ్బంది పడుతుండగా, మరోవైపు సక్రమంగా విధులకు హాజరయ్యే వారు పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లు ఉన్నాయి. ఒక వైద్యురాలితో పాటు ముగ్గురు జవాన్లు, 22 మంది శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్(ఎస్ఎఫ్ఏ)ల పర్యవేక్షణలో సిబ్బంది ఈ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తుంటారు.

67 గ్రూపులు.. 469 సిబ్బంది..

మొత్తం 67 గ్రూపులు ఉన్నాయి ఒక్కో గ్రూపులో ఏడుగురు చొప్పున మొత్తం 469 మంది పారిశుధ్య సిబ్బంది పనులు నిర్వహించాల్సి ఉంది. అయితే, కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున సిబ్బంది విధులకు రావడం లేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిబ్బంది అత్యధికంగా విధులకు గైర్హాజర్ అయ్యే సర్కిళ్లలో కుత్బుల్లాపూర్ ద్వితీయ స్థానంలో ఉందని అధికారులు అంటున్నారు. ఈవిషయంలో వైద్యాధికారి కవితకు ఉన్నతాధికారులు మెమో కూడా జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం

ఎఫ్ఆర్ఎస్‌తో వెలుగులోకి...

నాలుగు డివిజన్లలో ఉన్న 469 మంది సిబ్బంది రోడ్లను శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం తదితర పనులను చేయాల్సి ఉంది. వీరి హాజర్ నమోదుకు ఫేస్ రికగ్నైజ్ సిస్టంను అందుబాటులోకి తెచ్చారు. ఏడాది కాలంగా కొందరు విధులకు హాజరు కాకపోవడంతో తమపై అదనపు పని భారం పడుతోందని సక్రమంగా విధులకు వచ్చే కార్మికులు వాపోతున్నారు. 22 మంది ఎస్ఎఫ్ఏల్లో మొగులయ్య, మల్లేష్, శ్యామ్‌సుందర్ అనే ముగ్గురు కొన్ని నెలలుగా పనికి రావడంలేదు. అదే విధంగా 469 మంది సిబ్బందిలో 17 మంది మృతి చెందగా 20 మంది లాంగ్ లీవ్ పెట్టారు. 70 మంది ఎఫ్ఆర్ఎస్ చేయించుకోవడం లేదు. ఏడాది కాలంగా వీరు విధులకు గైర్హాజరవుతున్నా అధికారులు మౌనం పాటించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అందరికీ నోటీసులు

107 మంది విధులకు సక్రమంగా రావడం లేదని డీసీ నర్సింహ, వైద్యురాలు కవిత గుర్తించారు. వీరిలో అనారోగ్య సమస్యలున్న వారిని మినహాయించి మొగతావారు ఎందుకు రావడం లేదో తెలపాలని, రాకుంటే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్టు సమాచారం. అవసరమైతే వీరిని విధుల నుంచి తొలగించి కొత్తవారికి ఉపాధి కల్పించే యోచనలో అధికారులు ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగానే గురువారం 80 మందికి నోటీసులు జారీ చేశారు.

తప్పనిసరిగా రావాలి

సగానికి పైగా సిబ్బంది విధులకు హాజరు కావడంలేదు. వయసు పైబడిన వారు, అనారోగ్య కారణాలతో ఉంటే పర్వాలేదు. కానీ చాలా మంది పనికి రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధులకు హాజరు కావాలి. లేని పక్షంలో ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటాం.

నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ




రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ మురుగు

చింతల్‌లో అధ్వానంగా పారిశుధ్య వ్యవస్థ

కుత్బుల్లాపూర్, మే 9 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్‌లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైంది. చింతల్‌లోని సోని కిరాణా దుకాణం నుంచి భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటికకు వెళ్లే రోడ్డులో నిత్యం మురుగు నీరు లీకవుతూ రోడ్డుపై నిలుస్తోంది. అదే విధంగా రాధాకృష్ణ ట్రేడర్స్ రోడ్డులో మోరీ ల నుంచి తీసిన పూడిక మట్టిని సిబ్బంది తర లించకుండా అక్కడే వదిలేయడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు తెలిపారు. డ్రైనేజీ లీకేజీ లను అరికట్టడంతో పాటు మట్టి కుప్పలను తొలగించాలని వారు ప్రజలు కోరుతున్నారు.


తరలించకుండా రోడ్డుపై వదిలేసిన పూడిక మట్టికుప్పలు


బహదూర్‌పల్లి రోడ్డుపై ఏర్పడిన గుంతలు


దూలపల్లి మైసమ్మగూడ వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

గజానికో గుంత.. అధికారులకు లేదు చింత!

- అధ్వానంగా దూలపల్లి- బహదూర్‌పల్లి రోడ్డు
- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు
- మరమ్మతులపై దృష్టి పెట్టని దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు

దుండిగల్, మే 9 (ఆంధ్రజ్యోతి): దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల మధ్యలో ఉన్న దూలపల్లి, బహదూర్‌పల్లి రహదారి గుంతలు పడి అధ్వానంగా తయారైంది. బహదూర్‌పల్లి ఫారెస్టు రోడ్డు మొదలుకొని, దూలపల్లి ఫారెస్టు రోడ్డు ముగింపు వరకు దాదాపు కిలో మీటర్‌కు పైగా ఉన్న ఈ రోడ్డులో గజానికి ఒక గుంత చొప్పున 20 నుంచి 25 గుంతలు ఏర్పడ్డాయి.

- ముఖ్యంగా కొంపల్లి నుంచి దూలపల్లి, దూలపల్లి నుంచి బహదూర్‌పల్లి ప్రాంతాల మధ్య మైసమ్మగూడ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులతో పాటు అధ్యాపకులు ఈ రోడ్డుపైనే అధికంగా రాకపోకలు సాగిస్తారు. ద్విచక్రవాహనాలపైనే ఎక్కువగా మంది విద్యార్థులు కళాశాలకు వస్తుంటారు. ఏదైనా కారణంతో ఆర్టీసీ బస్సు సమయానికి రాకపోతే ఇద్దరు లేదా ముగ్గురు ఒకే ద్విచక్రవాహనంపై ప్రయాణం చేస్తుంటారు. రోడ్డు గుంతల కారణంగా నిత్యం ఈ మార్గంలో ఏదో ఒకచోట అదుపు తప్పి పడిపోతున్నారు. ప్రమాదాల్లో గాయాలకు గురి కావడమే కాకుండా ప్రాణాల కోల్పోయిన ఘటనలు కూడా జరిగాయి.

ఫారెస్ట్ అధికారులకూ పట్టదాయె..

ప్రమాదాలు జరుగుతున్నా కూడా దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం లేదా కొత్తగా రోడ్డు వేయడం వంటివి చేయడంలేదు. ఈ గుంతల రోడ్డు మొత్తం ఫారెస్టు ప్రాంతంలోనే ఉంటుంది. ఫారెస్టు అధికారులు కూడా అధ్వానంగా ఉన్న ఈ రోడ్డును బాగు చేయించడం లేదు. ఇప్పటికైనా దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల అధికారులు దూలపల్లి, బహదూర్‌పల్లి రహదారిని నేరుగా పరిశీలించి మరమ్మతులు చేయించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

మురుగునీటిని కట్టడి చేయాలి

పేట్‌బషీరాబాద్, మే 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నిత్యం మురుగునీరు పారుతూ రోడ్డుపై ఉన్న చిన్న గుంతల్లోకి చేరుతోంది. వాహనాలు ఆ రహదారిలో వెళ్తుండటంతో చిన్న గుంతలు పెద్దవిగా మారి రోడ్డు ధ్వంసమైపోతోంది. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సెంట్రల్ పార్కులో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరుపొంగి ఏరులై పారుతోంది. ఈ ప్రాం తంలో పురాతనమైన పైప్‌లైన్ ఉంది. అప్పటి జనాభాకు అనుగుణంగా వేసిన పైప్‌లైనే నేటికీ కొనసాగుతోంది. సెంట్రల్ పార్కులో బహుళ అంతస్తు భవనాలను నిర్మిస్తున్నారు. వాటిని అత్యధికంగా వసతి గృహాలకు అద్దెకిస్తున్నారు. వసతి గృహాల నుంచి అత్యధికంగా వస్తున్న మురుగు నీరు మ్యాన్‌హోళ్ల నుంచి పొంగి రోడ్డుపైకి చేరడంతో రహదారి గుంతలమయంగా మారుతోందని స్థానికులు వా పోతున్నారు ఇప్పటికైనా మున్సిపల్‌అధికారులు స్పందించి పొంగుతున్న డ్రైనేజీ నీరును కట్టడి చేయాలని కోరుతున్నారు.


సెంట్రల్ పార్కులో మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు

'సైన్యానికి అండగా నిలుద్దాం'

బాలానగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ పని ముగిసిపోతుందని పలువురు కార్పొరేటర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా బాలానగర్ నేతలు శుక్ర వారం ర్యాలీ నిర్వహించారు. బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజుకాలనీ గాంధీ విగ్రహం నుంచి బాలానగర్ ప్రధాన రహదారి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఫతేనగర్: భారతసైన్యానికి మద్దతుగా, దేశ సైనికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదని ఆకాంక్షిస్తూ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శుక్రవారం ఫతేనగర్ శివాలయంలో, ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు.


భారత సైన్యం క్షేమం కోరుతూ పూజలు చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

నిఘా నీడలో తహసీల్దార్ కార్యాలయం

- కుత్బుల్లాపూర్ ఆఫీసులో 8 సీసీ కెమెరాల ఏర్పాటు
- అక్రమ నిర్మాణదారుల ఆందోళనల నేపథ్యంలోనే..

గాజులరామారం, మే 9(ఆంధ్రజ్యోతి):కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం సీసీ కెమెరాల నిఘాలోకి వెళ్లింది. ఈ కార్యాలయం ఏర్పడిన నాటి నుంచి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయలేదు. దీంతో కార్యాలయానికి ఎవరు వస్తున్నారు.. వెళ్తున్నారు అనే సమాచారం లేక అధికారులు ఇబ్బంది పడేవారు. కత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయి. కబ్జాదారులు ఈ భూములను ఆక్రమించుకొని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారింది. అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడానికి వెళ్లినప్పుడు కొనుగోలుదారులు ఆందోళన చేపట్టి, ఆ ఇళ్లను కూల్చివేయకుండా అడ్డుకోవడమే కాకుండా భారీ సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి అధికారుల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇలాంటి ఘటనలకు చెక్కు పెట్టేందుకు డీటీ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కార్యాలయం చుట్టూ 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రధాన గేటు నుంచి మొదలుకొని తహసీల్దార్ గది వరకు ఈ కెమెరాలను బిగించారు. దీంతో కార్యాలయం చుట్టూ నిరంతరం నిఘా ఉండనుంది.



కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం, (ఇన్‌సెట్‌లో) ఎంట్రన్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా


మహిళా సంఘాలకు రుణపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధితోనే మహిళా సాధికారిత సాధ్యం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, మే 9 (ఆంధ్రజ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పొదుపు సంఘాల మహిళలు ఎమ్మెల్యేను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన పొదుపు సంఘాలు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. గండిమైసమ్మ పొదుపు సంఘానికి రూ. 20 లక్షలు, సరోజిని పొదుపు సంఘానికి రూ. 18 లక్షలు, తిరుపతి పొదుపు సంఘానికి రూ. 17 లక్షలు ఋుణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, పొదుపు సంఘాల సభ్యులందరూ ఐక్యమత్యంగా ఉండి, కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధిస్తే, వారి కుటుంబమే కాకుండా రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు.


కార్మికురాలు నాగమణికి చెక్కును అందజేస్తున్న మదన్‌గౌడ్

కార్మికురాలికి న్యాయం

షాపూర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఇరవై ఏళ్లుగా హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న నాగమణి (75)ను వయస్సు రీత్యా ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. శుక్రవారం షాపూర్‌నగర్‌లోని మదన్‌గౌడ్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఉపాధి కోల్పోయిన నాగమణి తన కుమారులు రమేష్, ప్రసాద్ హాజరయ్యారు. తమ తల్లికి న్యాయం చేయాలని కోరుతూ కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్‌ని కలిశారు. ఆయన పలుమార్లు పరిశ్రమ మేనేజ్‌మెంట్‌తో సంప్రదింపులు జరిపి నాగమణికి కంపెనీ ప్రతినెలా రూ 2500 పింఛ న్ రూపంలో అందించేందుకు అంగీకరించింది. ఉద్యోగం నుంచి తొలగించినందుకు నష్టపరిహారంగా రూ. 2 లక్షలు ఆమెకు ఇప్పించారు. కార్యక్రమంలో కె. సుభాష్, కె. రాంబాబులు తదితరులు పాల్గొన్నారు.


షాపూర్‌నగర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఉగ్రవాదాన్ని సహించేది లేదు: ఎన్ఎస్‌యూఐ

షాపూర్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని సహించేది లేదని, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలన్నారు. దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.